రాయాల్సిన కథ - వి.వి.బి. రామారావు



పెట్టెలో ఆఖర సిగరెట్టు ముట్టించుకో బోయారు విశ్వనాథంగారు. చటుక్కున వెలిగి ఆరిపోయింది అగ్గిపుల్ల. మరో పుల్ల తీయబోయి ఖాళీ అగ్గిపెట్టె చూసుకుని సిగరెట్టు పెట్టెలో పెట్టేశారు.

"నమస్కారం గురూగారూ!... తీరికగా కూచున్నారు... లెర్నర్స్ ఎవరూ రాలేదా?"

రోడ్డుమీద వెళుతూ ఓ ఆయన విశ్వనాథంగారిని పలకరించాడు.

"ఆటలవుతున్నాయట అయోధ్యా మైదానంలో, అక్కడికి పోయారు... అవిటి వాడిని అరుగుమీద కూచున్నా... అగ్గిపెట్టె ఉందా? అన్నట్టు నువ్ సిగరెట్టు కాల్చవు కదూ!"

"లోపలికెళ్ళి తెస్తాలెండి!"

"వద్దులే... అది మడిలో ఉంటుంది... గాసేపు ఆగుతాలే... అవునోయ్ ప్రసాదూ...

యన్.టి.ఆర్.
రాజకీయాల పరిశీలన
నటరత్న: మక్కళ్ తిలకం: రామాయణంలో పిడకల వేట
రచన: నాటి "ఆంధ్రప్రభ శాస్త్రి"
ఇందులో ఇంకా....
తెలుగువారి తెగులు: నటరత్న నాటకీయత: తిరపతిరభస
1/4 క్రౌన్ సైజు 40 పేజీలు
ధర 3/-లు
* విడికాపీకి అదనంగా రు. 3-50 రిజిష్టర్డు పోస్టేజికింద పంపాలి. అంటే మొత్తం రు. 6-50 పంపనిదే కాపీ పంపజాలము.
* పది పుస్తకాల పైనుంచి 25% డిస్కౌంట్. రవాణా చార్జీలు ఆర్డరు పంపినవారే భరించాలి.
* 50 కాపీల పైబడిన ఆర్డర్లకు లారీ సర్వీసులలో రవాణా చార్జీలు మేమే భరించి పంపగలము.
* సొమ్ము ముందుగా అందనిదే ఏ ఆర్డరు అంగీకరించబడదు.
For details please contact
Cards Crafts Classics
8 State Bank Street
P B. No. 2421 Madras 2
Phone: 85029 & 83792

రాయాల్సినకథ

ఈ మధ్య కనబడడం లేదు. కమాను వెళ్లావా?"

"కమాను లేదు పాడూలేదు. ఇంటింటా తిరిగి ఓటర్ల జాబితా రాయమన్నారు. ఉపాధ్యాయ వృత్తి అన్నతరువాత మామూలు మనుషులు కంటే మాలో సామాజిక స్పృహ ఉండాలిగా..."

"రచయిత పనిపించుకున్నావ్ సుమా.."

—"ఇదిగో అగ్గిపెట్టె!" లోపలి నుంచి సోమిదేవమ్మగారు అందించారు.

"నమస్కారం అమ్మగారూ!"

"ఆశీర్వాదం నాయనా..."

"నేనెటూ బజారుకే బయలుదేరాను... కూరగాయలేమైనా కావాలా?"

"ఏం అక్కరలేదులే..."

పంచి ఊపుకుంటూ మెట్లు దిగుతున్న ప్రసాదుకి మనసులో ఏదో మెదిలింది ఆయన అవిటివాడు... డయబెయటిక్ గాంగ్రీన్ అయితే నలభైవ ఏటనే కాలు తొడవరకూ తీసేశారు. ఉద్యోగం పోయింది. పైగా పెద్ద రోగం... ప్రకృతిని నమ్ముకొని ఆ చికిత్సా విధానం పాటిస్తూ పిల్లలని ఏవరంతటి వాళ్లని చేసేసి భార్యా భర్తలిద్దరూ చల్లగా సంసారం చేసుకుంటున్నారు

విశ్వనాధం పిల్లల డబ్బుమీద ఆశపడే మనిషి కాదు. తనకు ఒక కాలు లేకపోయినా, రెండో కాలు పనికి రాకపోయినా ఎప్పుడూ ముఖంలోకి విషాదం తొంగి చూడనియ్యకుండా హుందాగా, ఆనందంగా బ్రతుకుతున్నారు. నుదుటన విభూతి పిండికట్లు, కుంకుమబొట్టు... నవ్వుతూ ఆత్మీయుల్లా అందరితో మాటాడుతారు.

ఆయన భార్య సోమిదేవమ్మ మాటలనిండా ఆత్మీయతే. ముఖంలో ఎప్పుడూ ప్రసన్నతే.

ఆవిడ కష్టాలు తెలిసిన వాళ్ళకి ఏంత కష్టం కలిగించినా ఆవిడకేం కష్టం కలిగించవేమో. చూసేవాళ్లెవరైనా ఆవిడ అలాంటి కష్టాలను ఎలా మోయగలుగుతుందన్న ప్రశ్నను వేసుకుంటే కాసేపటికి ఆవిడ స్థైర్యం వెనుక ఉన్న బలం ఆమె పాతివ్రత్యమని తేటతెల్లమై మన పురాణాల లోని, ఇతిహాసాలలోని పతివ్రతలమీద గౌరవం కలుగుతుంది. అంతకు ముందే ఉన్నవాళ్లకయితే ఇనుమడిస్తుంది. తృప్తికీ, ఆనందానికీ

ఏలుగురుతు తిప్పుతున్న పెత్రమ్

రెక్కల మీద
మాడే డొక్కల మీద
'కరెన్సీ'ని కారు సొకగా పరిసేసి
సవాలచ్చ తలకాయః కొని
న్న్ ... అర్పిపొయ్‌నా
నడుమ్ వాల్చనీయండొరే—

స్వరగ సొక్కే గ్చ్చి
పట్టు పరుపుల మీద ఇసిరేసి
ఎన్నికల వాగ్దానాల్లో
ఎన్ని కలలో గంటూ
ఇంసక్కా నిద్దరోతన్నా!
నన్నెవురూ లేపకండొరే—

అయినా
నీ యబ్బ సొమ్మేం బొయ్యింది
తెగ మొరుగుతన్నావే నా 'బొజ్జ' జూసి
నేనేం ఎనకేసినా నా కొరకు ?
నీ యువ్వ—
జాస్తి మాట్లాడినవా
నా ఇట్టం
గుర్రెట్టి నిద్దరోతాను
రేపొచ్చే ఎలక్సన్ల వొరకు !—

— కలికిరి వి. అబ్దుల్ ఖాదర్

భౌతిక భోగభాగ్యాలకీ సంబంధం లేదని ఋజువు చేసేవారి దాంపత్యం వెలుగునే వెదజల్లుతుంది

ప్రసాద్ కూడా ఓనాడు ఆయన దగ్గర షార్ట్‌హాండ్ నేర్చుకోవాలనుకున్నవాడే... నేర్చుకున్నవాడే !

—కంపెనీలో స్టెనోగా పనిచేసి రోగంతో అవిటి వాడయి, ఉద్యోగం పోగొట్టుకున్న విశ్వనాధం తన విద్యనే నమ్ముకున్నారు. తెల్లవారిన దగ్గర నుంచి రాత్రి ఎనిమిదింటి వరకూ షార్ట్‌హాండ్ నేర్చుకొనే పిల్లలు వస్తూనే ఉంటారు. లేదన్న చింత లేకుండా, అవిటినని ఆరాటం లేకుండా, జీవితం గడుపుకొంటున్న మనిషి.

—బజారు నించి తిరిగొచ్చి ఓటర్ల జాబితా రాసుకుంటుంటే ఏవో రాయాలనిపించి... కాగితం మీద నాలుగు ముక్కలు కథకి మూప రాసుకున్నాడు ప్రసాద్. వికలాంగుల

సంవత్సరం... ప్రభుత్వం మాటలు... మాయ... మీడియా గోల... జోల... అవిటి వాళ్ల యావ...

మూస మనసులో మెదులుతోంది... మూసలో ప్రాణం పొయ్యాలనుకుంటూ హనుమాయమ్మ భర్త సాంబశివరావు స్త్రీ అరవై మూడు — తరువాత మరొకటి — మరొకటి. మూసకాస్తా ముక్కలయి పోయింది. కలలో వించి ఎగిరిపోయింది. స్కూలు పాఠం— ప్రైవేటు... జాబితా... పాతిక వాట్ల వెలుతురు.

పేరు కింద పేరు. పేరు కింద పేరు. ఓటర్ల జాబితా... ఇది ప్రజాస్వామ్యానికి వెన్నెముక... మరో పేరు...

—"ఏమండీ! ఆవిడ...పిన్నిగారొచ్చారు.."

"ఎవరే పిన్నిగారు..." ప్రసాద్ తల పైకెత్తి టేబిలుమీద అలారం వాచీ ముఖం చూశాడు. తొమ్మిది కావస్తోంది.

టేబిలు—కుర్చీ కంటే ప్రసాదుకి నేలే బావుంటుంది. నేలమీద ఉండడమే ఘనతన్న భావనొకటి... కుర్చీ నేలకంటే ఎత్తన్న భయమొకటి.

"ఆ రండి! రండి ఇంత చీకటిలో వచ్చారు!"

"వీధి దీపాలు అన్నీ వెలుగుతున్నాయి... ఏంలేదు నాయనా... ఆ నాలుగో వీధి కమ్యూనిటీ హాలుకు రేపు సాయంకాలం మేష్టారుగారిని రమ్మన్నారట... నువ్... నేనూ వస్తాననుకో... కొంచెం సాయం..."

"వివరాలు మాష్టారినే అడుగుతా ఉండండి!" ప్రసాద్ లేచి చొక్కా తొడుక్కొని బయలుదేరాడు...

"వికలాంగుల సంవత్సరం కదా ... రేపు వికలాంగుల దినంట. రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ నన్ను కలెక్టరుగారు అక్కడికి రమ్మన్నారని వచ్చి చెప్పాడు. కాగితం పెట్టమంటే పెట్టాను...ప్రభుత్వం మా కోసం చేస్తున్నది వద్దనడమెందుకు, పాతికోపరకో ఇస్తారేమో, ఫోటోలట — డాక్టర్ సర్టిఫికేటులు అన్నీ పంపించాను ఓ శిష్యుడు వచ్చి చెబితే... నీకు అయిదింటికి తీరిక అవుతుందా ?"

"తప్పకుండామాష్టరూ...నేనో పావుగంట ముందేవచ్చి మిమ్మల్ని తీసుకెళతాను."

ఇంటికివచ్చి తను రాసిన కథ మూస చూసుకున్నాడు. సామాజిక స్పృహ తో విద్యలొచ్చి తెల్లవార్లు పడుకున్నాడు.

మరుసటి రోజు సాయంకాలం స్కూలు నుంచి నేరుగా మాస్టారు ఇంటికే వెళ్లాడు. ఆయన గదిలోంచి అరుగుమీదికి, మెట్లకిందకీ దేక్కుంటూ వచ్చి రిక్షా మీద కూచోబెడితే కూచున్నారు.

కమ్యూనిటీ హాలు ముందు కార్లూ, కోలాహలం. హాల్లో కుర్చీలు వేయించి అనేక రకాల వికలాంగులను బొమ్మల కొలువులా పేర్చారు.

వేదిక మీద కలెక్టరుగారూ, అధికారులూ పెద్దలూ, వికలాంగుల కష్టాలూ, వారి ఎడల సమాజం యొక్క బాధ్యతా, ప్రభుత్వం వారి ఆరాటం ప్రసంగాలయ్యాయి.

ఎవరో ఓ చీటీ ప్రసాద్‌కి అందించారు మేష్టారు కియ్యమని. అది ప్రసాదే ముందు చూశాడు. 'మీరు మాట్లాడాలని మనవి' — " కలెక్టరుగారిచ్చారట మీకు " — ప్రసాదు అందించాడు.

మైకు విశ్వనాథంగారి ముందుంచారు — ఆయన గొంతు విప్పి చెబుతున్నారు.

"అవిటి వాళ్లమని చచ్చిపోవడం లేదు. బ్రతుకుతూనే ఉన్నాం. ఎలాగో తింటూనే ఉన్నాం. మన బ్రతుకుల్ని మనం బండో బరువో ఎలాగోలాగ ఈడ్చుకుంటున్నాం. అయితే మన కష్టాలను ఇతరులు రవంత గుర్తించి మన ఎడల కించిత్ సానుభూతి అవగాహనా చూపి మన మనుగడని గుర్తిస్తే మన కదే పదివేలు. సమాజానికి మన మెవరమూ గుదిబండలం కాకూడదనే విన్నపం...ప్రజాస్వామ్యం మనం ఏరి కోరి తెచ్చుకున్నాం, సంక్షేమ రాజ్యం కట్టుకున్నాం. ప్రజా ప్రభుత్వం కాగితాల మీద నుంచి, వేదికల మీది నుంచి దిగి మన మనుషుల్లోకి, మనుష్యుల మనసులలోకి రావాలి. అది వస్తోందనడానికిదే నిదర్శనం. ఈ సంతోషం మీ అందరితో పంచుకుంటున్నాను. నా కింత వయసొచ్చింది...బతుకంతా అవిటి వాడిని కాను...కాని ఈ రోజు, ఈ క్షణం నా బాధ ఏ నాడూ నేను పడనంత బాధ. ఇంతమంది బాధపడుతున్న వాళ్లిక్కడే ఉన్నారని నాకు తెలియదు ...

మిమ్మల్ని చూస్తుంటే నాకు మనస్సు తరుక్కుపోతోంది ... ప్రభుత్వ మన్నది ఒక ఊహ. ఒక భావన — ఒక యాబ్‌స్ట్రాక్షన్ అంటారు దొరలు — అదే కాదు. ప్రభుత్వం అంటే మనుషులు. ప్రభుత్వమంటే అధికారులు కారు. విందుచేతనంటే ఎంతటి అధికారయినా ముందు మనిషి తరువాతే అధికారి... అవిటి వాళ్ళని చూసి జాలిపడి మనం చెయ్యగలిగిన పనులు మనకు ఇవ్వాలి. దేశమంటే మాకూ భక్తి ఉంది. మేం చెయ్యగలిగినది మమ్మల్ని చెయ్యనివ్వండి. పని ఇయ్యమనే మనం అడుగుదాం, బిచ్చం వెయ్యమని కాదు. ఆ దశకు అతీతంగా

Hemson TRANSISTORS



Built with infinite care & matched components to excel in quality, performance & reliability

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక & గోవాలో డీలర్లందరివద్ద లభించును.

తయారు చేయువారు: హెమ్‌సన్ ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్ ప్రై. లి.

4—3—321, బ్యాంకువీధి, హైదరాబాద్.



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

ప్రబోధ శక్తి

ఉత్తములు ఇతరుల బాగు కోరి మంచి పద్ధతులను బోధిస్తారు. ఇతరులు పై వారిని చెడ్డ మార్గంలో దింపడానికే ప్రయత్నిస్తారు. సత్ప్రబోధంకంటె దుష్ప్రబోధానికి శక్తి ఎక్కువ. మంచి ప్రబోధం చాలా నిదానంగా గాని పని చెయ్యదు. చెడ్డ ప్రబోధం స్వల్పకాలంలోనే తల కెక్కి మనిషిని మార్చివేస్తుంది. రోగికి మంచి మందయినా పని చెయ్యడానికి కొంత ఆలస్యం కావచ్చును. కాని విషం దృఢ కాయునికయినా ఒక క్షణంలో ప్రాణాలను తీసివెయ్యగలదు. అందువల్ల దుష్ప్రబోధానికి లొంగకుండా ఉంటేనే క్షేమం కలుగుతుంది లొంగిపోతే హాని తప్పదు.

కైక సంగతి చూడండి. ఆమెకు తన కుమారుడు భరతుని కంటె రాముని యందే వాత్సల్యం, అభిమానం అధికం. దశరధుని ముగ్గురు భార్యలకు ఏమాత్రం ఎరుసు లేదు. దశరధునికి లభించిన పాయసాన్ని ముగ్గురూ పంచుకున్నారు గదా!

రాముని పట్టాభిషేక వార్తను విని ఆమె వింతగానో పొంగిపోయింది. తన కుమారుని పట్టాభిషేకంగానే భావించింది కాని, తన దాసియైన మందర దుష్ప్రబోధం వల్ల ఆమె పూర్తిగా మారిపోయింది.

తుమ్మెద ఒక పురుగును తెచ్చి తన గూటిలో ఉంచి, ఝుంకారం చేస్తూ దాని చుట్టూ తిరిగితే కొంతకాలానికి ఆ కీటకం భ్రమరమై పోతుందని అంటారు దీనినిబట్టే భ్రమరకీట న్యాయం ఏర్పడింది ఆ విధంగానే మంధర చేసిన ఎడతెగని ప్రబోధం వల్ల కైకలో—అనుకోని గొప్ప మార్పు వచ్చింది.

కైక మొదట్లో మంధర బోధనలను చెవిని పెట్టలేదు కాని ఆ దుష్టురాలు చెవిని ఇల్లు కట్టుకొని ప్రబోధించినది రాముడు రాజయితే కౌశల్యదే సర్వాధికారమనీ, కైక ఆమె చెప్పుచేతలలో మెలగవలసి వుంటుందనీ విషభావాలను బాగా తల కెక్కించినది. ఇందులో స్వార్థం కూడా ఉన్నది ఇప్పుడు కైకకు ప్రాభవం ఎక్కువగా ఉన్నందువల్ల — ఆమె దాసి మంధర దాసీ జనానికి అధికారిణిగా ఉన్నది కైక ప్రాభవం తగ్గిపోతే తన అధికారం తగ్గిపోతుంది ఏ దాసీ కూడా తన్ను లెక్కచెయ్యదు. భరతుడే రాజయితే యీ చిక్కు లేదు. మంధర స్వార్థం ప్రభుత్వాన్నే తల్లకిందులా చేసింది. దుష్టుల కుయుక్తులు ఎంత పనినైనా చెయ్యగలవు. వారి ప్రబోధాలకు లొంగకూడదు. ★

ప్రతకాలనే—మా కంటె బాధపడే మనుషులకు అండగా ఉండాలనే మా ఆవేదన – మనందరి ఆవేదనా. మాకు అందరిలాగే జీవించాలని ఆశ ఉంది ... మా మనసులు అవిటివి కావు...''

తెలుగు కష్టపడి నేర్చుకున్న పంజాబీ కలక్టరుగారు ముందుకు వంగి వింటున్నారు. పెన్ను తీసి కాగితం మీద ఏదో రాశారు. వెనుక మంచి తాసిల్దారు గారు కాబోలు ఓ ఫైలు అందించాడు. కలెక్టరుగారు మరేదో రాశారు ... తాసిల్దారు గారికి చెమట పడుతోంది విశ్వనాథంగారు మాట్లాడడం ముగిస్తున్నారు.

''మమ్మల్ని మనుష్యులుగా గుర్తించాలనుకున్న సమాజానికీ, ఆ సమాజం ఏర్పరచుకొన్న ప్రభుత్వానికీ, దానిని నడుపుతున్న అధికారులకీ, అధికారంలో ఉన్న మనుష్యులకీ మా అందరి తరఫునా ధన్యవాదాలు చెబుతూ నా కిచ్చిన అవకాశానికి కృతజ్ఞత చెప్పకుంటూ

రాయాల్సినకథ

సెలవు...''

మైక్ వేదిక మీదకు వెళ్ళింది.

కలక్టరుగారు ముందు విశ్వనాథంగారి పేరే పిలిచారు. ఓ పదిమంది ఆయనను సాదరంగా వేదిక మీదకు చేర్చారు.

విశ్వనాథంగారు స్వయంగా తన చేతులతో నడుపుకోగలిగే మూడు చక్రాల సైకిలుకు అమర్చిన కుర్చీ.

ప్రభుత్వం దానిని ఆయనకు అందిస్తున్న కానుకగా కలక్టరుగారు దానిని అభివర్ణించారు ఆయన సొంతంగా చెయ్యి ఊతిచ్చి విశ్వనాథంగారిని కుర్చీ బండీ మీద కూర్చోబెట్టారు. పెవకాల అందరూ మంచొని ఫొటోగ్రాఫర్ వంక చూస్తున్నారు. మునిసిపల్ కమీషనర్‌గారు విశ్వనాథంగారి భార్యను ఫొటోలోకి రమ్మన్నారు.

—''ఇదేదో సన్మానంలా చేశారోయ్! దానం పట్టినట్టులేదు నాకు'' — ఇంటికి వస్తూ అన్నారు విశ్వనాథంగారు

ప్రసాద్ ఇంటికి వచ్చి తన మూస వంక చూసుకొని ఆలోచనలో పడ్డాడు రాయాలనిపించిన మాట నిజం . రాయాలనిపించిన తరువాత...రాసింది వేరు...

రచయితగా సామాజిక నిష్పృహలో మంచి స్పృహలోకి ఎదిగి – కాకపోతే మేల్కొని – మరునటిరోజు మరో విషయం తెలుసుకున్నాడు

సొంతంగా నడుపుకునే సైకిలు కుర్చీ అసలు ముందు ఎవరికి ఉద్దేశింపబడిందంటే ... ఓ అంధుడికి ... అదే తాసిల్దారుగారి తత్తరపాటుకీ, చలికాలంలో చెమటకీ కారణం ...కలెక్టరుగారు దాన్ని అక్కడికక్కడ మార్పు చేసి విశ్వనాథంగారికి ఇచ్చారు.

తాసిల్దారు వెనుక కథలోకి వెళ్లదలుచుకోలేదు ప్రసాద్—సామాజిక నిష్పృహకి జారిపడిపోడం ఇష్టంలేక. ★